రుగ్మతల నివారణకు ముందస్తు అవగాహన

డాక్టర్ రమేష్ బాబు, డిప్యూటీ సీఎంవో, శ్రీరాంపూర్ ఏరియా ఆస్పత్రి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సింగరేణి ఉద్యోగుల్లో వ్యాధులు రాకుండా ముందస్తు అవగాహన కల్పిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డిప్యూటీ సీఎంవో డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: శ్రీరాంపూర్ ఏరియాలో ఎంతమంది వైద్యసేవలు పొందుతున్నారు ?

డిప్యూటీ సీఎంవో : నస్పూర్, శ్రీరాంపూర్ డిస్పెన్సరీల ద్వారా ప్రతీ రోజు సుమారు 700 మంది వరకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు సేవలు పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎక్కువగా ఎలాంటి రుగ్మతలు కలిగివారు వైద్యం కోసం వస్తుంటారు ?

డిప్యూటీ సీఎంవో : సీజనల్ వ్యాధులైన జ్వరాలు, దగ్గు, జలుబు వంటి సమస్యలున్న వారు వస్తారు. బీపీ, షుగర్ పేషెంట్లు సేవలు పొందుతున్నారు. ప్రతీరోజు 60మంది ఫిజియోథెరపీ సేవలు అందుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి : వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉన్నాయా? సిబ్బంది సరిపోయినంత మంది ఉన్నారా ?

డిప్యూటీ సీఎంవో : అల్ట్రా మోడ్రన్ ల్యాబ్, రేడియాలజీ విభాగం, క్వాలిటీ, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బంది సైతం సరిపోయినంత ఉన్నారు. 24 గంటలు సేవలందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా ?

డిప్యూటీ సీఎంవో : వ్యాధుల నివారణకు ముందస్తుగా క్యాన్సర్, గుండెపోటు, బీపీ, షుగర్, ఇతర వ్యాధులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. వైద్య శిబిరాల ద్వారా వ్యాధులు నిర్ధారణ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి అవగాహన కల్పిస్తున్నారా ?

డిప్యూటీ సీఎంవో : గనులపై సదస్సులు ఏర్పాటుచేసి హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి ఉద్యోగులకు తెలుపుతూ జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నాం.

- శ్రీరాంపూర్

శృతి మించుతున్న రియల్టర్ల ఆగడాలు



కబ్జాకు గురైనట్లు చెబుతున్న సర్వే నెంబర్ 315లోని పట్టాభూమి

- నకిలీ డాక్యుమెంట్లతో కబ్జాలకు యత్నం
- పట్టా భూములనూ వదలని వైనం
- రేట్లు పెరగడంతో ఖాళీ భూములపై కన్ను

మంచిర్యాల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకూ శృతి మించుతున్నాయి. భూముల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో ఖాళీ జాగ కనిపిస్తే చాలు.... అది పట్టా భూమైనా సరే కబ్జాలకు పాల్పడుతున్నారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, భూముల చెరపడుతున్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వ, ఇనాం, అసైన్డ్, చెరువు శిఖం, వాగులు, నాలాల కబ్జాలకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రస్తుతం పట్టా భూములను సైతం వదలడం లేదు. సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న భూములు, స్థానికంగా ఉండని యజమానుల స్థలాలే లక్ష్యంగా అడ్డదారులు తొక్కుతున్నారు. తాజాగా జిల్లా కేంద్రంలోని హమాలివాడలో పట్టా భూమిపై కన్నేసిన కొందరు దాన్ని హస్తగతం చేసుకొనేందుకు అందులోని పెంకుటిళ్లను కూల్చివేయగా, బాధితుడు లబోదిబోమంటున్నాడు.

● ఖాళీ స్థలాలే లక్ష్యం...

యజమానులు అందుబాటులో లేని ఖాళీ స్థలాలపై కన్నేస్తూ వాటిని అక్రమ పద్ధతుల్లో చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు అవినీతి అధికారుల అండదండలతో సదరు భూములకు నకిలీ డాక్యుమెంట్ తయారు చేస్తారు. ఆ డాక్యుమెంట్ సహాయంతో మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకుంటారు. ఇంటి పర్మిషన్ రాగానే, దాని ఆధారంగా భూమిని అమ్మకానికి పెట్టి అందిన కాడికి దండుకుంటారు. అప్పటి వరకు అదే స్థలంలో ఉన్న ఇంటికి మున్సిపల్ అనుమతులున్నా.. మళ్లీ నంబర్లు జారీ చేయడం జిల్లా కేంద్రంలో ఆనవాయితీగా వస్తోంది. ఇలా హమాలివాడలోని గర్మిళ్ల శివారులోగల సర్వే నంబర్ 315/అ లోని సుమారు ఎకరం స్థలంపై కన్నేసి దాన్ని ఆక్రమించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సదరు భూమిని ఆకుల నారాయణ, అతని వారసుల వద్ద గోదావరిఖనికి చెందిన పూదరి మల్లాగౌడ్ అనే వ్యక్తి 24-08-2007న కొనుగోలు చేశాడు. అందులో రెండు పురాతన ఇళ్లు, కాంపౌండ్, షట్టర్లు ఉన్నాయి. 25-03-2019న ఇళ్ల యాజమాన్య మార్పిడి కూడా జరిగింది. యజమాని స్థానికంగా ఉండని కారణంగా దానిపై ఇతరుల కళ్లు పడ్డాయి. 08-11-2024న గేటు తొలగించడంతో బాధితుడు 100కు డయల్ చేయడంతో పాటు మరునాడు మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు సైతం చేశాడు. పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయినప్పటికీ 20 రోజుల అనంతరం అందులోని ఇళ్లను కూడా కూల్చివేశారు. అంతటితో ఆగకుండా షట్టర్లను కూడా కూల్చివేయడంతో విధిలేని పరిస్థితుల్లో బాధితుడు 27-11-2024న మళ్లీ పోలీసులను ఆశ్రయించాడు. అయితే మూడు నెలలు నెలలు కావస్తున్నా బాధితుడికి న్యాయం జరుగకపోగా, ఎదుటి వ్యక్తులు భూమి వదిలి వెళ్లిపోవాలంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వాపోయాడు. అయితే తన భూమిపై కన్నేసిన వ్యక్తులు 315/బీ1 సర్వే నంబరుతో పత్రాలు సృష్టించి వారి పేరిట పట్టా -

మిగతా 7లో

అధికారులు న్యాయం చేయాలి..

తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిని ఇతరులు హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని పలుమార్లు పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. అసలు రికార్డుల్లో లేని సర్వే నంబర్లతో పత్రాలు సృష్టించినా పట్టించుకొనేవారు లేకుండా పోయారు. ఈ విషయమై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయగా, న్యాయం కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను.

- పూదరి మల్లాగౌడ్

బహిరంగ సభను విజయవంతం చేయండి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 23న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టసభలకు ఎన్నికైన వారు కేంద్రంలో ప్రధాన బాధ్యతల్లో ఉన్న మంత్రులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడడం సరైంది కాదన్నారు.

దేశంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తిరగబడితేనే అప్పుడు స్వాతంత్ర్యం లభించిందన్నా రు. కమ్యూనిస్టుపార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సీపీఐ అనుకూలమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, కలీందర్‌ఖాన్, మల్లయ్య, దాసు, చంద్రశేఖర్, నర్సయ్య, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంచిర్యాలలోని మార్క్స్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 14 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. రైతు భరోసా ఇప్పటికే ఒక పంటకు ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇళ్లపథకం సంవత్సరం దాటినా ఆచరణలోకి రాలేదని, పోడు భూముల పట్టాల ఊసేలేదని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్య, వైద్య రంగాల్లోమార్పులు రాలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలన్నారు. సమావేశంలో నాయకులు లాల్‌కుమార్, బ్రహ్మానందం, మంగ, మల్లన్న, తిరుపతి, ప్రభాకర్, జ్యోతి, రామన్న, శ్రీకాంత్, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలి

జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్



వినాదాలు చేస్తున్న నాయకులు

నెన్నెల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, డిమాండ్ చేశారు. వామపక్ష నాయకులతో కలిసి మండలంలోని మైలారం ప్రాంతంలో గతంలో చేపట్టిన ప్రాజెక్టు పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2008లో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాల్వలు తవ్వారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రాణహిత పనులను నిలిపివేసి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నీతానై కుట్రతో నీరు లేదనే సాకుతో మేడిగడ్డకు మార్చి అన్నారం, సుందిళ్ల బ్యారేజిలు నిర్మించారన్నారు. ఎలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ లేకుండా నేరుగా కాలువల ద్వారా నీరు పారించి ఈ ప్రాంతాన్ని సశ్యశామలం చేసే ప్రాణహిత ప్రాజెక్టుకు ఇప్పటికైనా నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమో క్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, ఏఐకే(ఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, సీపీఎం జిల్లా నాయకుడు దాగాం రాజారాం, టీడీపీ జిల్లా నాయకుడు మణిరాం సింగ్, టీడీపీ మండల అధ్యక్షుడు గణేష్ సింగ్, సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి గొంగొర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం

- అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

కాసిపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితోనే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ముత్యంపల్లి రైతువేదికలో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. కాసిపేట ఆదివాసీ మండలం కావడంతో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని, అందుకే ఆదివాసీ మహిళలకు చదువుపై ఆసక్తి పెంచి వంద శాతం అక్షరాస్యత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. చదువుకున్న మహిళ ఇల్లు సామాజిక, ఆర్థికరంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మార్చి 31లోగా సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా సిబ్బంది ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆర్థిక సహాయం అందించడం ఆనందంగా ఉందని, కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బంది సంపూర్ణ అక్షరాస్యత కోసం భాగస్వాములు కావాలన్నారు. మండలంలోని 22 గ్రామాల్లో ఉచిత వృత్తి విద్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ సంస్కృతి కళాకారులు అక్షరాస్యతపై ఆటపాటల ద్వారా వివరించారు. అనంతరం కాసిపేట ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై పెద్దపల్లి జిల్లా అంతర్గాం ఎంపీడీవో ఎంఏ అలీం గుండెపోటుతో మృతిచెందడంపై సంతాపం ప్రకటించి నివాళులర్పించారు.

కార్యక్రమంలో వయోజన విద్యా జిల్లా ప్రాజెక్టు అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్, డీఆర్‌డీఏ పీడీ కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, సీడీపీవో స్వరూపరాణి, కాసిపేట తహసీల్దార్ బోజన్న, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, డీఆర్‌పీలు బండ శాంకరి, కొండు జనార్దన్, ఎర్ర సువర్ణ, సుమన్, కో ఆర్డినేటర్లు సంధ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీని తనిఖీ చేసిన డీఈవో

తాండూర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తాండూర్‌లోని విద్యావనరుల కేంద్రాన్ని డీఈవో యాదయ్య ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఐడీ(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజస్ట్రీ) గురించి, మధ్యాహ్న భోజనం బిల్లులు పూర్తి చేశారా అని ఎంఈవో మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. బడ్జెట్ ప్రకారం పూర్తిగా బిల్స్ సబ్‌ట్రెజరీ ఆఫీస్‌కు, కెనరా బ్యాంకుకు పంపడం జరిగిందని ఎంఈవో వివరించారు. అనంతరం మాదారంలోని మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి సువర్ణ ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుంచి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచర్ల నుంచి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు ఏడు మీటర్ల వెడల్పుతో, 7.4228 హెక్టార్లలో బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపానదలు సమర్పించాలని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్, అటవీ అధికారి శివ్‌ఆశిష్‌సింగ్, అదనపు కలెక్టర్ మోతిలాల్, రోడ్లు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలి

శ్రీరాంపూర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని మంచిర్యాల డివిజన్ సామాజిక ఆరోగ్య అధికారి రామమూర్తి పేర్కొన్నారు. నస్పూర్ గ్రామంలో లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఎండీటీ ద్వారా చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా తగ్గించి, అంగవైకల్యం కలగకుండా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు మంతెన వెంకటేష్, డి. పుష్ప, అక్తర్‌బేగం, ఆశా కార్యకర్తలు సీపతి పావని, సిరిపురం మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులను కల్పించాలి

వేమనపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులను కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బుధవారం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే మెటీరియల్ పనులను, పల్లెప్రగతి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీవో సత్యప్రసాద్, ఈసీ మధుకర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై అట్రాసిటి కేసు నమోదు చేయండి



డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

దండేపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పాటల గొంతుక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోళ్ల రాజమల్లు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపల్లి బాపు డిమాండ్ చేశారు. బుధవారం దండేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ విజయకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఎందుకివ్వాలని బండి సంజయ్ అనడం సరికాదన్నారు. గద్దర్ గురించి మాట్లాడే అర్హత అతనికి లేదన్నారు. గద్దర్‌పై చేసిన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చల అంజన్న, నాయకులు కొంగల నవీన్, బచ్చల సుబాష్, ఎండీ రహిమతుల్లా, అర్షిత్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ అన్నారు. బుధవారం మంచిర్యాలలోని రజకభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంటనే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ తీసుకుని ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు మోహన్, అంజన్న, సతీష్‌మాదిగ, శరత్ మాదిగ, శంకర్ మాదిగ, చంద్రశేఖర్ మాదిగ, కిషన్ మాదిగ, శివకుమార్ మాదిగ తదతరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్యప్రచారాలు మానుకోవాలి

జన్నారం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : సోషల్ మీడియాలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదని తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి మందాడి నానేశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్‌కు చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి వాట్సాప్ గ్రూపులో ఎమ్మెల్యేపై అనుచిత పోస్టులు చేశారన్నారు. వెంటనే అతడిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సోనేరావు, హన్మంతరావు, బహదూర్‌పాషా, కనకధర్మారావు, వసంతరావు, ప్రకాష్ పాల్గొన్నారు.

బాలికలు, మహిళల రక్షణే లక్ష్యం

- మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాల క్రైం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): బాలికలు, మహిళల రక్షణే లక్ష్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. డీసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మహిళల కళాశాలల ప్రిన్సిపాల్స్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, ప్రభుత్వ, ప్రైవేటు బాలికల వసతి గృహాలకు సంబంధించిన బాధ్యులు, వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ హాస్టల్స్‌లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రిసెప్షన్ కారిడార్ నలువైపులా పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించే విధంగా కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి సమాచారం యాజమాన్యం వద్ద ఉండాలన్నారు. బాలికల ప్రవర్తన, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలని సూచించారు. ప్రమాదకర పరిసితులు ఉన్నా, ఎవరైనా హాస్టల్ వద్ద అనుమానాస్పదంగా కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోద్‌రావు, ఎస్సైలు, షీటీం ఎస్సై హైమ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

కష్టపడ్డారు..కొలువులు కొట్టారు

- సర్కారు బడుల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు కైవసం
- మొదటిసారి విఫలమైనా.. రెండో ప్రయత్నంలో విజయం

7

బస్‌షెల్టర్లు లేక.. ప్రయాణికుల పాట్లు

- రోడ్ల పక్కనే బస్సుల కోసం పడిగాపులు
- నిలువనీడ లేదు.. కూర్చునే పరిస్థితి లేదు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బస్సుకోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

6

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు

పట్టణ సీఐ రాజేంద్రప్రసాద్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏంటీ?

సీఐ : పట్టణంలో రద్దీ ఉండే కూడళ్ల వద్ద వాహనాలు రోడ్డుపై ఉండకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. మార్కెట్ వ్యాపారులకు కూడా అవగాహన కల్పిస్తున్నాం. రద్దీ ప్రాంతాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాం.

ఆంధ్రజ్యోతి: చోరీల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ : పట్టణంలో చోరీలు జరుగకుండా గస్తీ పెంచాం. సీసీ కెమెరాలను కాలనీల్లో ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించాం.

ఆంధ్రజ్యోతి: ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. బస్టాండు, రైల్వే స్టేషన్లలో సమావేశాలు నిర్వహించి ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నాం.

- కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు

- రోడ్ల పక్కనే బస్సుల కోసం పడిగాపులు
- నిలువనీడ లేదు.. కూర్చునే పరిస్థితి లేదు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

బస్ షెల్టర్లు లేక జిల్లాలోని దహెగాం, బెజ్జూరు మండలాల ప్రయాణికులకు నిలువ నీడ కరువైంది. ఎండ, వానల్లో ప్రయాణికులు బస్సుల కోసం రోడ్లపై గంటల తరబడి పడిగాపులు పడక తప్పడం లేదు.



రోడ్డుపై నిలిపిన బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

దహెగాం, జనవరి 29(ఆంధ్రజ్యోతి): దహెగాంలో బస్టాండు లేక పోవడంతో ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు. మండల కేంద్రానికి విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు అవ సరాల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. 30 కిలో మీటర్ల దూరం నుంచి మొట్లగూడ, రావులపల్లి, దిగి డ, లోహ, శంకరాపురం గ్రామాల నుంచి ప్రజలు మండల కేంద్రానికి వచ్చి బెల్లంపల్లి, కాగజ్‌నగ్, ఆసిఫాబాద్ పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వీరు బస్సుల కోసం వేచి చూసేందుకు మండల కేంద్రంలో బస్టాండు లేక పోవడంతో ఆ ప్రాంతంలో కిరాణ దుకాణాలు, హోటళ్లు, శివాజీ విగ్రహం వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, స్పందించి చర్యాలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..



మంల కేంద్రంలో బస్టాండు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. చెట్లు, దుకాణాలు, హోటళ్ల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

- దుర్గం మంజుల, విద్యార్థిని

పట్టించుకునే వారేరి..



మండల కేంద్రాల్లో బస్‌షెల్టర్లు లేకున్నా పట్టించుకోవడం లేదు. ప్రయాణికులు సంఖ్య పెరిగి ఆదాయం సమకూరుతున్నా అధికారులు పట్టించుకోవం లేదు. ఒక్కోసారి రెండు నుంచి మూడు గంటల పాటు బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

- గుర్లె తారాబాయి, ఇట్యాల

ఎండకు ఎండుతూ..

బెజ్జూరు,(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బస్టాండు లేక పోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ బస్టాండు నిర్మాణం చేపట్టాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బస్టాండు నిర్మాణానికి అప్పటి ఎంపీ మధుసూదన్‌రెడ్డి రూ.3 లక్షలతో భూమి పూజ చేశారు. కాగా నిధులు సరిపోలేని కారణంగా పనులను ప్రారంభించలేదు. దీంతో వచ్చిన నిధులు వెనక్కి మళ్లాయి. ఆ తరువాత బస్టాండు నిర్మాణం కోసం ఎవరు చొరవ చూపని కారణంగా మరుగున పడిపోయింది. అధికారులు స్పందించి బస్‌షెల్టర్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నాగోబాకు మెస్రం వంశీయుల పూజలు



గోవాడ్‌లో పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు కోడళ్లు



కానుకలు సమర్పించి గోవాడ్‌లోకి వస్తున్న మెస్రం వంశీయులు కోడళ్లు

ఇంద్రవెల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహించిన అనంతరం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్ర కారం నాగోబా సన్ని ధిలో కొత్త కోడళ్లకు పరిచయ కార్యక్ర మం (బేటింగ్) ని ర్వహించారు. అనంతరం మెస్రం వంశీ యులు పెద్దల సమ క్షంలో సతీక్ దేవత, నాగోబాను దర్శిం చుకున్న తర్వాత మెస్రం వంశీయుల పెద్ద ల ఆశీస్సులు పొందిన తరువాత కోడళ్లుగా స్వీకరించి వారికి గోవాడ్‌లో ప్రవేశం కల్పించారు. 22 కితలకు చెందిన కొత్త కోడళ్లు బుధవారం ఉదయం గోవాడ్ నుంచి కోనేరు నీటిని తీసుకొచ్చి గోవాడ్‌ని శుద్ధి చేశారు. 22 కితల వారీగా సేకరించిన నవ ధాన్యాలతో నైవేద్యాలు తయారు చేశారు. కితల వారీగా 22 పొయ్యిలు ఏరాటు చేసుకుని సంప్రదా య వంటకాలు జొన్న గట్కాను వండి నాగోబాకు నైవేద్యాలు సమర్పించారు. కొత్త కోడళ్లు ఉపవాస దీక్షలు విరమించి కితల వారీగా సహపంక్తి భోజనాలు చేశారు. గురువారం నాగోబా ప్రధాన ఆలయం వెనుక పెర్సాపేన్, బాన్‌పేన్‌లు చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్, మెస్రం చిన్ను పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావు, కటోడ మెస్రం కోసు, కటోడ మెస్రం కోసేరావు, ప్రర్ధాంజీ మెస్రం దాదారావ్, మెస్రం తిరుపతి, మెస్రం నాగనాథ్, మెస్రం తుకారం, మెస్రం హన్మంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు. కాగా జాతరకు వచ్చే ఆదివాసీ గిరిజనులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తేవడానికి ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించడానికి అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.

నాలుగురోజులైనా మిస్టరీ వీడని మమత కేసు

- ఆచూకీ దొరకని కుమారుడు
- 25న మంచిర్యాలలో కారెక్కిన మమత

27న గంగాధరలో మృతదేహం లభ్యం

గంగాధర, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మమత హత్య కేసు మిస్టరీ నాలుగు రోజులైనా వీడలేదు. ఈనెల 25న మంచిర్యాలలో నూనె ప్యాకెట్ తీసుకొస్తానని కొడుకును తీసుకుని బయలు దేరింది. మంచిర్యాలలో 25న కారులో ఎక్కిన మమత 27న గంగాధర మండలం కురిక్యాల సమీపంలో శవమై కనిపించింది. గంగాధర పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివిధ పత్రికల్లో వచ్చిన కథనానికి మంచిర్యాలలోని తల్లిదండ్రులు గంగాధర పోలీసులకు తమ కూతురేనని సమచారం అందించారు. ఐదేళ్ల కింద భరత్ అనే వ్యక్తిని ప్రేమపెళ్లి చేసుకోగా వారికి కుమారుడు పుట్టాడు. అయితే భార్యభర్తల మధ్య మనస్పర్థలతో మమత తల్లిగారింట్లో ఉంటోంది. ఈనెల 25న పెంచికల్‌పేట తల్లిగారింట్లో నుంచి నూనే ప్యాకెట్ తీసుకొస్తానని చెప్పి కుమారుడిని తీసుకుని కారులో ఎక్కినట్లు సీసీ పుటేజీల్లో రికార్డైంది. 27న గంగాధర మండలంలో మమత శవమై కనిపించింది. అయితే మమతను చున్నీతో హత్య చేయగా నాలుగు రోజులైనా కుమారుడి ఆచూకి లభ్యం కాలేదు. మమతను కారులో తీసుకొచ్చింది ఎవరు.. అక్కడే హత్యచేసి గంగాధరలో పడేశారా లేక ఇక్కడే హత్య చేశారానేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలింది. మార్చూరీలో ఉన్న మమత మృతదేహన్ని బుధవారం తల్లిదండ్రులు, భర్త గుర్తించారు. అనంతరం మమత మృతదేహన్ని పోస్టుమార్టం నిర్వహించి వారికి అప్పగించారు. ప్రస్తుతం ఈ కేసు గంగాధర పోలీసులకు సవాలుగా మారింది. కారు ఆచూకీ కోసం ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో పలు సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. ఎవ్వరు హత్య చేశారు, హత్యలో ఎంతమంది పాల్గొన్నది, కారు లభిస్తేనే పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసుల భావిస్తున్నారు.

కాసిపేటలో ముగిసిన మమత అంత్యక్రియలు



మమతతో కొడుకు ధ్రువన్(ఫైల్)

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా గంగాధర మండలం కురిక్యాల వరద కాలువ సమీపంలో అనుమానాస్పదంగా మృతిచెందిన మేడ మమత (30) అంత్యక్రియలు బుధవారం కాసిపేట గ్రామంలో అత్తింటి వారు నిర్వహించారు. గత సోమవారం గంగాధర మండలం కురిక్యాల వరద కాలువ సమీపంలో గుర్తుతెలియని మృతదేహన్ని గంగాధర పోలీసులు గుర్తించారు. ఆధారాలను బట్టి మమతగా గుర్తించారు. కేసు దర్యాపులో భాగంగా మృతురాలు వివరాలను పోలీసులు వెల్లడించారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేటకు చెందిన మమత కాసిపేట గ్రామానికి చెందిన మేడ భరత్ మంచిర్యాల ఆసుపత్రిలో పనిచేస్తుండగా ఒకర్ని ఒకరు ఇష్టపడి సహజీనం చేస్తూ కాసిపేటలో నివసించేవారు. వీరికి నాలుగేళ్ల కొడుకు ధృవన్ ఉన్నాడు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో నాలుగు నెలల క్రితం మమత ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తిరిగి సోమవారం గంగాధర మండలం సమీపంలో శవమై కనిపించింది. గంగాధర పోలీసులు బుధవారం మృతదేహన్ని భర్తకు అప్పగించారు. దీంతో భర్త భరత్, అత్తింటివారు అంత్యక్రియలు నిర్వహించారు. మమత మృతదే హం లభించింది కానీ మమతతో వెళ్లిన కొడుకు ధృవన్ ఆచూకీ లభించ కపోవడంతో ఇరు కుటుంబాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధృవన్ ఎక్కడ..?

కరీంనగర్‌క్రైం, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మమతతోపాటే ఉన్న కొడుకు ధృవన్ జాడ మూడు రోజులైనా తెలియకుండా పోయింది. మృతదేహంపై ఉన్న గాయాల ఆధారంగా ఆమెది హత్యగా భావిస్తున్నారు. కానీ ఆమెతో ఉన్న కొడుకు, సెల్‌ఫోన్‌లు ఎక్కడ ఉన్నాయనేది తెలిస్తే మమత మృతికి కారణాలు వెల్లడయ్యే అవకాశముంది. మమత కుటుంబ సభ్యులతోపాటు బంధువులు, ఆమె భర్త, బంధువులను ఇప్పటికే విచారించిన పోలీసులు మరి కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ధృవన్‌ను క్షేమంగా పట్టుకోవటమే ప్రధానధ్యేయంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏ చిన్న ఆధారం, సమాచారాన్ని కూడా వదిలిపెట్టకుండా నిశితంగా పరిశీలిస్తూ ఉన్నతాధికారుల సూచనలతో ముందుకు సాగుతున్నారు.

ప్రేమ విఫలమై యువకుడి బలవన్మరణం

బెల్లంపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని అంబేద్కర్ రడగంబాల బస్తీలో బుధవారం జరిగింది. టూ టౌన్ ఎస్‌ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన చింతల వివేక్(21) చిన్నతనంలోనే తండ్రి మృతిచెందగా తల్లి రాజేశ్వరితో కలిసి బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ రడగంబాల బస్తీలో ఉంటున్నాడు. పదో తరగతి వరకు చదివిన వివేక్ మంచిర్యాల పట్టణంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేసేవాడు. ఇటీవల స్థానికంగా ఓ యువతిని ప్రేమించాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో బాధపడుతూ దిగాలుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తల్లి, అమ్మమ్మతో కలిసి టీవీ చూస్తూ పడుకున్నాడు. బుధవారం ఉదయం ఏడు గంటలకు వివేక్‌ను లేపుదామని వెళ్లగా రేకుల షెడ్డు పైకప్పుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మంచిర్యాల క్రైం, జనవరి 29(ఆంధ్రజ్యోతి) మంచిర్యాల పట్టణం తిలక్ నగర్‌లో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు సీఐ కిరణ్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా తొమ్మిది మంది పేకాట ఆడుతుండగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6,300 రూపాయలు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. వీరిలో నలుగురు పారిపోయారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రిటైర్డు గని కార్మికుడి ఆత్మహత్య

కాసిపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన సింగరేణి రిటైర్డు కార్మికుడు రత్నం రాజలింగు (56) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదేళ్ల క్రితం రాజలింగు సింగరేణిలో పదవీ విరమణ పొందాడు. కొంత కాలంగా తీవ్రఅనారోగ్య సమస్యలతో బాధపడుతూ గతంలో రెండుసార్లు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు ఆసుపత్రికి తరలించడంతో ప్రాణపాయం తప్పింది. బుధవారం బయటకు వెళ్లి వస్తానని చెప్పి కాసిపేట శివారు ప్రాంతంలోని టేకు చెట్ల ప్లాంటేషన్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వంట చెరుకు కట్టెల కోసం వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. వెళ్లి చూసే సరికి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు రాజలింగు కొడుకు రత్నం అనువర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మంచిర్యాలలో పెట్రోల్ పోసుకొని ఒకరు..

మంచిర్యాల క్రైం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన మైలగాని శంకర్ (54) అనే వ్యక్తి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. జీవితంపై విరక్తి చెంది సోమవారం ఎవరు లేని సమయంలో పెట్రోల్ పోసుకొని నిప్పటించుకున్నాడు. చుట్టు పక్కల వారు చూసి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దరఖాస్తులను పునఃపరిశీలించాలి



కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ధరణి పోర్టల్ దరఖాస్తులను పునఃపరిశీలించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి పోర్టల్‌లో దరఖాస్తులను పునః సమీక్షించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగానికి భూ సమస్యలే అధికంగా వస్తున్నట్టు తెలిపారు. వీటిని క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు., ప్రతి అధికారికి రెవెన్యూ చట్టాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. అలాగే వివిధ దరఖాస్తులతో వచ్చే వారితో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వీటితో పాటు నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు జారీ చేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ పెండింగ్ సమస్యలపై తహసీల్దార్లు దృష్టి సారించాలని సూచించారు.

● పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

ఆసిఫాబాద్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో టీప్రైడ్, డీట్, ప్రధాన మంత్రి విశ్వమర్మ పథకం అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీఐపాస్ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు. సంబంధిత అనుమతులను ఆయా శాఖల నిబంధనలకు లోబడి త్వరితిన జారీ చేయాలని సూచించారు. టిప్రైడ్ పథకం ద్వారా దళితులు, గిరిజనులకు సంబంధించి రెండు పెట్టుబడి రాయితీ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ.6.37 లక్షలు, 1 పావలా వడ్డీ రాయితీ దరఖాస్తును ఆమోదిస్తూ రూ.13 వేలు మంజూరు చేశామని తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం అశోక్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజేశ్వర్‌జోషి, బీసీసంక్షేమాధికారి సజీవన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ

రెబ్బెన, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ 2025 డైరీని బుధవారం సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమలో ఎస్‌ఓటూ జీఎం రాజమల్లు, ఖైరిగూడ పీవో నరేందర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు సాగర్ గౌడ్, ఇగురపు సంతోష్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడాలి

దహెగాం, జనవరి 29(ఆంధ్రజ్యోతి): కొలావార్ సమాజం కోసం, హక్కుల కోసం, అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలని కొలావార్ రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడి రవీందర్, అధ్యక్షుడిగా సుధాకర్, ఉపాధ్యక్షుడిగా రాజన్న, ప్రధాన కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శిగా మొండయ్య ఎన్నిక య్యారు. కార్యదర్శులుగా వెంకటేష్, కోశాధికారిగా లచ్చన్నతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణతో సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, గుర్తింపు యూనియన్ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఆనంద్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను రద్దు చేయాలి

శ్రీరాంపూర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): పెర్క్స్‌పై ఆదాయ పన్ను రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ ఏయా ఉపాధ్యక్షుడు జె.శంకం రావు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్కే 7 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర సంపదలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికులకు పెర్క్స్‌పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరారు. గనులపై లాకర్, క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు గరిగె స్వామి, పేరం రమేష్, కేంద్ర కార్యదర్శి మెండె వెంకటి, పిట్ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరు కావాలి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న గని మేనేజర్ ప్రవీణ్

మందమర్రిటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5గని మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. ఏరియాలోని కేకే 5గనిపై బుధవా రం గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ సంస్థలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విదుల్లో ఏమైనా ఇబ్బం దులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలుంటే తమకు చెప్పడం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కొత్తగూడెం కార్యాలయం నుంచి గైర్హాజరుకు సంబంధించిన సర్క్యూలర్ వచ్చిందని, భూగర్భ కార్మికులు 16 మస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మస్టర్లు చేయాలన్నారు. తరుచూ విధులకు గైర్హాజరైతే డిస్మిస్ అయ్యేఅవకాశాలుంటాయని, దీని వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. గైర్హాజరు కాకుండా విదులకు హాజరు కావాలని సూచించారు. గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యే వరకు కౌన్సెలింగ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు రమేష్,మాస్కుల కార్తీక్, బుచ్చయ్య, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలి

మందమర్రిటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : కార్మికులకు నాణ్యమైన పరికరాలు అందజేయాలని ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. మందమర్రిలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఉత్పత్తి సాధనలో నిమగ్నమై ముందుకు సాగుతూ సంస్థకు లాభాలు తెచ్చి పెడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సాధన సాధ్యమవుతుందన్నారు. గుర్తింపు సంఘంగా కార్మికుల హక్కుల సాదన కోసం తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కార్మికులకు డ్రిల్‌బిట్‌లు, ఇతర నాణ్యమైన పరికరాలను అందించాలన్నారు. విషయం ఏరియా జీఎంకు విన్నవిస్తామన్నారు. నాయకులు గాండ్ల సంపత్, సోంశెట్టి రాజేశం, పూదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారికి సన్మానం

మందమర్రిటౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఏరియాలోని కేకే 5 గనిలో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తూ ఉత్తమ అధికారిగా సీఎండీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న శంకర్‌ను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో గనిమేనేజర్ ప్రవీణ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రుతి మించుతున్న రియల్టర్ల ఆగడాలు

(5వ పేజీ తరువాయి)

ఉందని అధికారులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నట్లు బాధితుడు తెలిపాడు. అసలు గర్మిళ్ల శివారులో 315/బీ1 సర్వే నంబరుతో భూములే లేవని తెలుస్తోంది. అయినా డాక్యుమెంట్లు పుట్టుకురావడం గమనార్హం. సదరు భూమి విలువ సుమారు ఐదు కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఇదిలా ఉండగా పట్టా భూములను కబ్జా చేయడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. గతంలో స్థానిక జన్మభూమినగర్‌లోనూ ఓ పట్టా భూమిని కొంద రు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేయగా, బాధి తుడు పోలీసులను ఆశ్రయించాడు. కబ్జాకు యత్నించిన వారు సదరు స్థలం వద్దనే మకాం వేసి జల్సాలు చేసు కుంటూ భయభ్రాంతులకు గురిచేయడం గమనార్హం.

● భూములు కొనేందుకు జంకుతున్న జనం....

జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో పట్టా భూముల వివా దాలు నెలకొనడంతో వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ముందుకు రావడంలేదు. ఒక్కో భూమిపై రెండు, మూడు వర్గాలవారు కన్నేయడంతో వివాదాలు నెలకొంటున్నాయి. మందీమార్బలంతో అసలు యజమానులను బెదిరిస్తూ కబ్జాకు యత్నిస్తున్నారు. భూముల్లో నెలకొన్న వివాదాల కారణంగా అవసరానికి వాటిని అమ్ముకునే పరిస్థితి కూడా యజమానులకు లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు అసలు యజమానులకు న్యాయం చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బావి నుంచి వేడి నీళ్లు

- దండేపల్లి మండలం మదాపూర్‌లో ఘటన



బావి వద్ద వేడి నీటిని పడుతున్న అవునూరి మధుకర్

దండేపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఏదైనా చేద బావి నుంచి మాములుగా కాస్త వెచ్చని నీళ్లు రావడం చూస్తుం టాం. కానీ అక్కడ మాత్రం ఏకం గా వేడివేడి నీరు వస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేట పరిధిలోని మదాపూర్ గ్రామానికి చెందిన అవునూరి మధుకర్, జీవన్ ఇంటి వద్ద ఆరు రోజులుగా మంచినీటి బావిలో నుంచి వేడి నీళ్లు వస్తు న్నాయి. విషయం తెలుసుకున్న స్థానికులు స్నానాలు చేయడానికి బకెట్‌లలో వేడి నీళ్లు తీసుకెళ్తున్నారు. ఏదై నా విద్యుత్ సరఫరా అయి నీరు వేడుక్కుతుందేమోనని ఇంటి యజ మాని బావిలో మోటార్‌కు ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాడు. బక్కెట్ ద్వారా నీటిని తోడి చూసినా వేడి నీళ్లు వస్తున్నాయి. ఆరు రోజుల క్రితం వరకూ బావిలో నీళ్లు సాధారణంగానే ఉండేవని ఇంటి యజమానులు పే ర్కొంటున్నారు. ఈ విషయంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భూగర్భజలశాఖ ఉపసంచాలకుడు శ్రీనివాస్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా భూమి లోపల హైడ్రో థర్మల్ ప్రభావంతో ఈ విధంగా బావినీళ్లు వేడిగా వస్తుంటాయని వెల్లడించారు. నీటి నమూనాలు ల్యాబ్‌లో విశ్లేషిస్తే వేడిగా రావడానికి కల కారణాలు తెలుస్తాయని అంటున్నారు. వేడి నీటిని పరిశీలించిన స్థానికులు సుమారు అవి 50 డిగ్రీల ఉష్ణోగ్రతవద్ద ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

కష్టపడ్డారు.. కొలువు కొట్టారు..




● సర్కారు బడుల్లో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు కైవసం

● మొదటిసారి విఫలమైనా.. రెండో ప్రయత్నంలో విజయం

నెన్నెల, జనవరి 29(ఆంధ్రజ్యోతి): చుట్టూ అవ రోధాలున్నా ముందుకు సాగారు. అడ్డంకులు అధిగ మించి అనుకున్నది సాధించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూసి తమకు ఆసరాగా నిలిచేది విద్య ఒక్కటే అని గ్రహించారు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా పెట్టు కున్నారు. మొదటి ప్రయత్నంలో విఫలమైనప్పటికీ నిరుత్సాహపడ కుండా నిర్విరామంగా శ్రమించి రెండోసారి కొలువులు కైవసం చేసుకున్నారు. ఇటీవల ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీ పీఎస్సీ) పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన ముగ్గురు సత్తా చాటారు. ఎనగంటి నరేష్‌రెడ్డి, సత్యంశెట్టి సౌమ్య ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజ నీర్లుగా, కామెర రవీందర్ జూనియర్ టెక్నికల్ ఆఫీ సర్‌గా ఎంపికై నిరుద్యోగులకు ఆదర్శంగా నిలిచారు.

● చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయి...

ఘన్‌పూర్ గ్రామానికి చెందిన సత్యంశెట్టి సౌమ్యది నిరుపేద కుటుంబం. ఏడేళ్ల వయసులోనే తల్లిదం డ్రులను కోల్పోవడంతో కష్టాలు చుట్టుముట్టాయి. సౌమ్యతో పాటు ఆమె అక్క సారికను నానమ్మ పెండ్యాల కమలమ్మ చేరదీసి విద్యాబుద్ధులు చెప్పిం చారు. సౌమ్య 1వతరగతి నుంచి పదో తరగతి వరకు రామకృష్ణపూర్‌లోని సింగరేణి పాఠశాలలో చదివారు. ఎస్సెస్సీలో 8.2 జీపీఏ సాధించారు. పాలి టెక్నిక్ ఎంట్రెన్స్ రాసి ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరారు. 88శాతం మార్కు లతో డిప్లొమా పూర్తిచేశారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఉన్నత చదువులకు కష్ట మైంది. అక్క సారిక ఆసుపత్రిలో పనిచేస్తూ సౌమ్య



భర్త నరేష్‌తో సత్యంశెట్టి సౌమ్య

చదువులకు సాయంగా నిలిచారు. అక్క ప్రోద్బలంతో సౌమ్య హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఇంజనీరంగ్ కాలేజీలో చేరి బీటెక్ పూర్తి చేశారు. 2020లో ఘన్ పూర్ గ్రామానికి చెందిన ప్రైవేటు జాబ్ చేసే నరేష్ తో వివాహం జరిగింది. సౌమ్యకు చదవుపై ఉన్న శ్రద్ధను చూసి భర్త నరేష్ ప్రోత్సహించారు. పోటీ పరీక్షల ప్రిపరేషన్ కోసం హైదరాబాదుకు పంపించా రు. మొదట ఏఈఈ పరీక్ష రాసినప్పటికీ స్వల్ప తేడాతో ఉద్యోగాన్ని సాధించలేక పోయారు. రెండు నెలల వ్యవధిలో మరో నోటిఫికేషన్ వచ్చింది. ఓవైపు కడుపులో బిడ్డను మోస్తూనే పరీక్షకు సన్నద్ధమై రాశారు. తను పడిన కష్టానికి ఫలితం దక్కింది. ప్రభుత్వ ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 408వ ర్యాంకు సాధించింది. ఇరిగేషన్ శాఖలో అసి స్టెంట్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. చిన్ననాడే తల్లి దండ్రులను కోల్పోయినా తనను కష్టపడి పెంచిన నానమ్మ కమలమ్మకు రుణపడి ఉంటానని, అక్క సారిక, భర్త నరేష్ ప్రోత్సాహం వల్లే తాను ప్రభుత్వ ఉద్యోగం సాధించానని సౌమ్య పేర్కొన్నారు.

● ప్రభుత్వ పాఠశాలలో చదివి..



కుశ్నపల్లి గ్రామానికి చెందిన రైతు ఎనగంటి మధుకర్‌రెడ్డి-జయప్రద దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కొడుకు ఎనగంటి నరేష్‌రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ పాఠ శాలల్లోనే నరేష్‌రెడ్డి విద్యాభ్యాసం సాగింది. స్థానిక మండల పరిషత్ పాఠశాలలో ఐదోతరగతి వరకు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి వరకు చదివాడు. ఎస్సెస్సీలో 8.2గ్రేడ్ పాయింట్లు సాధిం చాడు. హైదరాబాద్‌లోని ఓ కాలేజీలో సివిల్ ఇంజ నీరింగ్‌లో డిప్లొమా చేశాడు. డిప్లొమాలో 92 శాతం మార్కులతో పాసయ్యాడు. మహాత్మాగాంధీ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 78 శాతం మార్కులతో బీటెక్ పూర్తి చేశాడు. మొదటి ప్రయత్నంగా 2022లో ఏఈఈ ఉద్యోగానికి పరీక్ష రాయగా ఒక్కమార్కుతో ఉద్యోగం మిస్సయింది. అయినప్పటికీ నిరుత్సాహ పడకుండా మరింత కసితో చదివి పోటీ పరీక్ష రాశాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 1008 మల్టీ జోనల్ ర్యాంకుతో ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజ నీర్‌గా కొలువు కొట్టాడు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కష్టపడి చదివినట్లు నరేష్‌రెడ్డి పేర్కొన్నాడు. ఏఈగా జాబ్ రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

● తల్లిదండ్రుల కష్టం చూడలేక..



కుశ్నపల్లి గ్రామానికి చెందిన కామెర ధర్మయ్య- పార్వతి దంపతు లకు ముగ్గురు సంతానం. ఉన్న ఒక ఎకరం పొలంలో సాగు చేస్తూ పిల్లలను చది వించారు. ముగ్గురు పిల్లల పోషణ, చదువుల కోసం ధర్మయ్య దంపతులు కూలి పనులకు సైతం వెళ్లేవారు. తల్లిదండ్రుల కష్టం చూస్తూ పెరిగిన పెద్దకొడుకు కామెర రవీందర్ చదువుతోనే తమ కష్టాలు దూరమ వుతాయని గ్రహించాడు. ఒకటో తరగతి నుంచి 7వతరగతి వరకు కుశ్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. మంచిర్యాల ప్రభుత్వ హాస్టల్‌లో చేరి 8వ తరగతి చదివాడు. ఆరోగ్యం సహకరించకపోవడంతో తిరిగి ఇంటికి వచ్చాడు. కన్నెపల్లి హైస్కూల్‌లో చేరి 9, 10 తరగతులు చదివాడు. 8 కిలోమీటర్ల దూరంలోని కన్నెపల్లికి ప్రతీరోజు సైకిల్‌పై వెళ్లి రావాల్సి వచ్చేది. కష్టపడి చదివి ఎస్సెస్సీలో 8.5 జీపీఏతో ఉత్తీర్ణత సాధిం చాడు. బెల్లంపల్లి జూనియర్ కాలేజీలో చేరి 877 మార్కులతో ఇంటర్ పాసయ్యాడు. హైదరాబాద్‌లోని ఓ కాలేజీలో బీటెక్ పూర్తి చేశాడు. అక్కడే ఉండి పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యాడు. గత సంవత్సరం ఏఈఈ పరీక్ష రాసినప్పటికీ ఐదు మార్కులతో ఉద్యోగం పొందలేకపోయాడు. వెనకడుగు వేయ కుండా ప్రిపరేషన్ కొనసాగించాడు. ఇటీవల విడు దలైన ఫలితాల్లో కాళేశ్వరం జోన్‌లో క్యాటగిరీ ర్యాంకు 11 సాధించి ఇరిగేషన్ శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. తల్లిదండ్రుల కష్టం చూసి చలించిపోయే వాడినని, ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టు కొని చదివానని రవీందర్ పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

- అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రెండో వార్డు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ జ్యోత్స్న ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారు లు ఎక్స్‌కావేటర్‌తో కూల్చడానికి బుధవారం వెళ్లారు. పోలీసుల బం దోబస్తు మధ్య ఎక్స్‌కావేటర్‌తో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న క్రమంలో మున్సిప ల్ మాజీ చైర్మన్ సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. నిర్మాణాన్ని కూల్చవద్దని నాలుగు రోజులు సమయం కావాలని తహసీల్దార్‌ను అడగగా ప్రభుత్వభూమిలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తామని చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాన్ని కూల్చకుండా ఎక్స్‌కావేటర్‌కు అడ్డుపడి తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో తహసీల్దార్ కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కూల్చవద్దని అడ్డుకోవడం తో పోలీసులు వారిని సముదాయించారు. నిర్మాణాన్ని కూల్చవద్దని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్న సమయంలో బస్తీ వాసులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. గతంలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలంలో కబ్జాదారులు అక్రమ



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మాణం చేపట్టారని బస్తీ వాసులు తహసీల్దార్‌కు తెలిపారు. అక్రమ నిర్మాణం కూల్చివేతను అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులను బస్తీ వాసులు హెచ్చరించారు. బస్తీ వాసులందరు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని తహసీల్దార్‌కు, పోలీసులకు మద్దతు తెలపడంతో చివరకు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాళ్లగురిజా ల సీఐ అఫ్జలుద్దీన్, ఎస్‌ఐ రమేష్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గాంధారి వనం అభివృద్ధికి అడుగులు

- వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్కు ఏర్పాటు

మందమర్రి టౌన్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మందమర్రి మం డలం బొక్కలగుట్ట రాష్ట్రీయ రహదారిని ఆనుకొని ఉన్న గాంధారి వనం అభివృద్ధికి చకచకా అడుగులు పడుతున్నాయి. వనంలో ఔష ధ గుణాలు ఉన్న మొక్కలను కూడా ఫారెస్టు అధికారులు నాటారు. వీటితో పాటు 40 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ పార్కులో ప్రతీ రోజు మందమర్రి, మంచిర్యాల, రామకృష్ణాపూర్ నుంచి వాకర్లు వస్తుంటారు. అంతేకాకుండా గాంధారి మైసమ్మను దర్శించుకునే కు టుంబాలు కూడా అందులో వంటావార్పు చేసుకొని భోజనాలు చే స్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కొంత అభివృద్ధి చేశారు. అటు జిల్లా కేంద్రానికి, మందమర్రి మండలానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఈ పార్కును అభివృద్ధి చేయడం ద్వారా ప్రజ లకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈనెల 14, 15 తేదీల్లో గాంధారి జాతర ఉన్న నేపథ్యంలో ఈ పార్కును మరింత ఆధునీకరించడానికి ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. దాదాపు 75 లక్షల నిధులతో చిల్డ్రన్ పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్కులో ట్రాకుకు సంబంధించి అధికారులు సర్వే కూడా చేపట్టారు. వాటర్ ప్లాంటు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ఆట పరికరాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. దాదా పు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్న గాంధారి వనాన్ని సుందరీకరణకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక దృష్టి సారించారు.

గాంధారి వనం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



నియోజకవర్గంలోని ఈ గాంధారి వనం అభివృద్ధిపై దృష్టి సారించా. అటవీ శాఖతో పాటు మున్సిపల్ అధికారులతో అభివృద్ధిపై చర్చించాం. నిధులు మంజూరు చేశాం. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం. గాంధారి జాతరతో పాటు గాంధారి ఖిల్లా గుట్టలకు సంబంధించి పర్యాటక రంగంగా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడతాను. సందర్శకులకు, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాము.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కాసిపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐదుగురు లబ్ధిదారులకు రూ. 1.24 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ అందజేశారు. అంజలికి రూ. 29 వేలు, రేషవేని ఓదెలు కు రూ. 12 వేలు, ప్రవీణ్‌కు రూ. 32 వేలు, శారదకు రూ. 13 వేలు, భాగ్యలక్ష్మీకి రూ. 38 వేల చెక్కులను అందజేశా రు. కార్య క్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్, గోలేటి స్వామి, గుండ రాజ్‌కుమార్, దేవేందర్, సల్మాన్, పోశన్న పాల్గొన్నారు.

కోనంపేట మాజీ సర్పంచ్ మృతి

నెన్నెల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనంపేట్ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంకణాల తిరుపతిరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన కుటుం బాన్ని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామ ర్శించారు. తిరుపతిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. గ్రామం లో నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

కంది పంట స్వాధీనం

దండేపల్లి, జనవరి29 (ఆంధ్రజ్యోతి): మండలం ముత్యంపేట గ్రామ శివారులో గల ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సర్వే నెంబరు లో 17లో కొర్విచెల్మకు చెందిన కారుకూరి శంకరయ్య అనే వ్యక్తి కంది పంట సాగు చేశాడు. ప్రభుత్వ భూమిలో సాగు చేసిన కంది పంటను బుధవారం కోసి అతను ఇంటికి తీసుకెళ్లే క్రమం లో స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ సంధ్యరాణి ఆదేశాల మేరకు ఆర్ఐ బొద్దుల భూమ న్న సంఘటనస్థలానికి చేరుకొని కోసి కంది పంటను స్వాధీనం చేసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యలయంలో రూ. 570కి వేలం పాట వేసినట్లు తహసీల్దార్ సంధ్యరాణి తెలిపారు.

'లక్ష డప్పులు వెయ్యి గొంతుల'కు తరలి రావాలి

జన్నారం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 7న హైద్రా బాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి అందరు తరలిరావాలని బీసీ కవులు, కలాకారులు, మేధావుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న పేర్కొన్నారు. బుధవారం జన్నారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలు గులు నింపాలని మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టును తీర్పును గౌరవించి వెంటనే వర్గీకరణ చేపట్టాలన్నారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమానికి బీసీలు తరలి రావాలన్నారు. సమావేశంలో మోహన్, వెంకటచారి, రాజలింగం, రాజు, ప్రభుదాస్, నరసయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

● లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జంగం రవి మాదిగలు పేర్కొన్నారు. బుధవారం జన్నారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

టేలా తొలగించాలని ధర్నా

శ్రీరాంపూర్, జనవరి 29 (ఆంధ్ర జ్యోతి): బస్టాండ్ నిర్మించేందుకు నిర్దేశించిన స్థలం లో వేసిన టేలాను తొలగించాలని కొత్తరోడ్డుకు చెందిన ప్రజలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో హైవే రోడ్డు కోసం ఇంటి స్థలాలు తీసుకోగా గడ్డం శంక ర్ అనే వ్యక్తికి చెందిన ఇంటి స్థలం పోయిందన్నారు. అతనికి ప్లాటు, పరిహారం అందించారన్నారు. కానీ తనకు స్థలం ఉందని ఆ జాగాలో రాత్రికి రాత్రి టేలా ఏర్పాటు చేశాడు. ఈ విషయాన్ని స్థానికు లు వ్యతిరేకించారు. తాము సింగరేణి జీఎంను కలిసి ఖాళీ స్థలంలో బస్టాండ్ నిర్మించాలని కోరామని, మంగళవారం అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారని, కానీ అంతలోనే సదరు వ్యక్తి టేలా ఏర్పా టు చేశాడని పేర్కొన్నారు. టేలా తొలగించి బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. శ్రీరాంపూర్ ఎస్‌ఐ సంతోష్ అక్కడికి చేరుకొని సమస్యను మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ల డంతో పరిష్కా రానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ధర్నా విరమించారు.

భూకబ్జాదారులపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

జన్నారం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలంలోని హన్మంతుపల్లి గ్రా మానికి చెందిన అవునూరి రాజయ్యను చందా రం గ్రామానికి చెందిన మిల్యాకారి మల్లేష్ భూమి కబ్జా చేసి దూషించిన కేసులో మిలూ రి మల్లేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయా లని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల్ల భరత్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగపే ట శివారులో రాజయ్య భూమిని కబ్జాచేయ డమే కాకుండా అతనిపై దాడికి పాల్పడ్డాడ న్నారు. ఇలాంటివి అరికట్టకపోతే దాడులు పెరిగిపోతాయని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రాజేశ్వర్, ఇందయ్య, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంటపొలంలో సూర్యచంద్రుల విగ్రహం

దండేపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేదరిపేట లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం సమీపంలో బుధవారం సూర్యచంద్రుల విగ్రహం లభ్యమైంది. లింగాల శ్రీమతి-ప్రకాష్‌రావు దంపతులకు చెందిన పంటపొలంలో బుధవారం ట్రాక్టర్‌తో పొలం ను దున్నుతూ చదును చేస్తుండగా ఏదోతాకి నట్లు శబ్ధం వచ్చింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ వెంటనే వారి ప్రకాష్‌రావు దృష్టికి తీసుకువ చ్చాడు. దీంతో స్థానికులు, పురోహితుడు అక్కడి వెళ్లి ప్రత్యేక పూజల నడుమ సూర్య చంద్రుడి విగ్రహాన్ని బయటికి తీశారు. విషయం తెలుసుకున్న స్థానిక భక్తులు విగ్రహం వద్ద చేరుకొని పూజలు చేశారు.



లభ్యమైన సూర్యచంద్రుల విగ్రహం

చదువుతోనే సమాజంలో గుర్తింపు



పిల్లలను పాఠశాలలో చేర్పించి మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్వేత

భీమారం, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, బడీడు పిల్లలందరు పాఠశాలలోనే ఉండా లని అని ఎస్‌ఐ శ్వేత అన్నారు. బుధవారం ఓఎస్సీ సర్వే, ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా భీమారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిం చి పాఠశాలలో పిల్లలను చేర్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచిగుర్తింపు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులందరూ పిల్లలను చదివించాలన్నారు. జైపూర్ ఎస్‌ఐ నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జగన్‌మోహన్ గౌడ్, గోవింద్‌సింగ్, స్పెషల్ కానిస్టేబుల్ మహేష్‌బాబు, డబ్యూపీసీ మనీ షా, హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, సీఆర్‌పీ సాగర్ పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

గర్మిళ్ల, జనవరి 29 (ఆంధ్రజ్యో తి): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని జీఎంసీకే సంస్థ నోడల్ అధికారి గౌతమ్‌రెడ్డిపేర్కొన్నారు. బుధవారం మంచిర్యాలలోని విద్యు త్ పర్యవేక్షణ అధికారి కార్యాలయం లో విద్యుత్ అధికారులతో సమావే శం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ వేసవిలో వినియోగదారు లకు అంతరాయం లేకుండా విద్యుత్ అదించడానికి రెండు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టే షన్లను నిర్మించామన్నారు. పవర్ ట్రాన్స్‌ఫా ర్మర్లు 15, అదనపు బ్రేకర్లు 145, ట్రాన్స్‌పోర్టు డీటీఆర్‌లు 17 లైన్ కెపాసిటర్లను అమర్చామన్నా రు. సమావేశంలో జిల్లా పర్యవేక్షణ అధికారి గంగాధర్, మంచిర్యాల, బెల్లంపల్లి డివిజనల్ ఇంజనీర్ రాజన్న, ఏడీఏలు పాల్గొన్నారు

అట్రాసిటి కేసు నిందితుడి రిమాండ్

లక్షెట్టిపేట, జనవరి 29 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని చందారం గ్రామానికి చెందిన మిల్యాకారి మల్లేష్ అనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. నిందితుడు ఈనెల 25వ తేదీన రంగపేట గ్రా మంలో అవునూరి రాజయ్య అనే వ్యక్తి పొలంను ట్రాక్టర్‌తో ధ్వంసం చేయడంతో పాటు దాడి చేసి కులంపేరుతో ధూషించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు బుధ వారం మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ విచారణ చేపట్టి నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

సంక్షిప్త సమాచారం

కాసిపేట (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపూర్ పంచాయతీలో పహాండి కూపర్ లింగు జాతర బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ జాతరను స్థానిక పూజారీ కుర్సెంగె బూదేశ్యావ్ ప్రారంభించారు. మొద టిరోజు ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులు జాతర జరగనుంది.

-కాసిపేట మండల ఎంపీడీవోగా ఏడేండ్లు విధులు నిర్వహించిన ఎంఏ అలీం ఇటీవల బదిలీపై పెద్దపల్లి జిల్లా అంతర్గాంకు బదిలీపై వెళ్లాడు. బుధవారం గుండెపోటుతో మృతిచెందగా కేఎంపీఎల్ సీజన్ 3 క్రీడాకారు లు, ఫ్రాంఛైజీ సభ్యులు , ఆర్గనైజేషన్‌మెంబర్లు నివాళులర్పించారు.

లక్షెట్టిపేట(ఆంధ్రజ్యోతి): సేవలు చేయడంతో సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలపమెంట్ చైర్మన్ ఫాంక్ విశ్వనాథ్ జర్మని అన్నారు. పట్టణ మున్సిపాలిటీకి చెందిన తొగరు రాజు సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు హైదరాబాద్‌లో నిర్వహించిన రజతోత్సవంలో తొరగు రాజును శాలువాలతో సన్మానించారు.

దండేపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని మదాపూర్ ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలకు మమత ఆర్‌వో వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందించగా బుధవారం ట్రస్ట్ చైర్మన్ శ్రీమతితో కలిసి తహసీల్దార్ సంధ్యారాణి ప్రారంభించారు.

లక్షెట్టిపేట (ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సంద ర్భంగా పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు ఏఎంవీఐ ఖాసీం అవగాహన కల్పించారు. ఏఎంవీఐ సూర్యతేజ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, రాణి, బ్రహ్మాజీ పాల్గొన్నారు.

చెన్నూరు(ఆంధ్రజ్యోతి): చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గురువారం పర్యటించనున్నారు. మందమర్రి మున్సిపాలి టీలో అమృత్ పథకం వాటార్ పైపులైన్ ప్రారంభించడంతో పాటు జైపూర్ మండలంలోని రామరావుపేట గ్రామంలోని సింగరేణి రోడ్డును సందర్శిం చనున్నట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

- చెన్నూరు పట్టణంలోని కొత్తగూడెం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్‌క్లబ్ చెన్నూరు అధ్యక్షుడు జాడి తిరుపతి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాస్, సంపత్, సాగర్, కొండయ్య, శ్రీపాల్, దామో దర్, శంకర్, ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, విజయ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ పాలనలో పట్టణంలో శంకుస్థాపన చేసిన మోడ్రన్ దోబీఘాట్‌ను పూర్తిచేయాలని తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు, పట్టణాధ్యక్షుడు గంగరాజుల రాంచందర్ తెలిపారు.

కోటపల్లి (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహిళ సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ జి. సౌజన్య అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భీమారం (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్కపల్లి కాలనీలోని మడల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ విద్యార్థులకు ఎల్ఐసీ అడ్వైజర్ రేషవేణి శ్రీనివాస్ బుధవారం వాటర్ బాటిల్స్‌ను అందించారు.

తాండూర్(ఆంధ్రజ్యోతి): గ్రూప్-4 ఉద్యోగాల్లో అర్హత సాధించిన కొలా వార్ ఎస్టీ అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఆదివాసీ కొలవార్ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు.

- మండలంలోని గంపలపల్లి పాఠశాలలో బుధవారం ఉదయం 9.30 గంటలు అయినా పాఠశాల తాళం తీయకపోవడంతో విద్యార్థులు బయటే ఉండి ఉ పాధ్యాయుని కోసం ఎదురుచూశారు.

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

సిర్పూర్(టి), జనవరి 29(ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో సిర్పూర్(టి) మండల కేంద్రంలోని నాగమ్మ చెరువు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. నాగమ్మ చెరువులో ఉన్న బుద్ధుడి విగ్రహాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడి విగ్రహాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన వెంట నాయకులు కీజర్‌హుస్సేన్, విక్రం, తుకారాం, ఉమాజీ, రమేష్, ఇప్పతుస్సేన్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

ఆసిఫాబాద్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల పరివర్తన నియమాళి అమలవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంసీసీ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల, 10వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేది వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. 27వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతాయని పేర్కొన్నారు. మార్చి 8వ తేది వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఎస్పీఎంలో ఎన్నికలు నిర్వహించాలి


జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎస్పీఎంలో ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ మిల్లు పునరుద్ధరణ తర్వాత వెంటనే నిర్వహించాల్సి ఉందన్నారు. కానీ ఇంత వరకు నిర్వహించడం లేదన్నారు. 2024లో కార్మిక శాఖ అధికారు నుంచి అన్ని సంఘాలకు లేఖలు వచ్చినట్టు తెలిపారు. నవంబరు మూడో తేది లోపు యూనియన్ల వివరాలు, వార్షిక రిటర్న్, వెంటనే అందజేయాలని సూచించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్పీఎంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్పీఎం మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూశన్న రాజన్న, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు వె .సోమన్న, కె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సమ్మె సైరన్



- సమస్యలు పరిష్కరించాలని కార్మికుల డిమాండ్
- యాజమాన్యానికి కార్మిక జేఏసీ నోటీసులు
- ఫిబ్రవరి 9లోగా ప్రభుత్వం స్పందించాలని వినతి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 14 నెలలు కావస్తున్నా తమ సమస్యలు పరిష్కరించడం లేదని ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని తదితర 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చారు. ఫిబ్రవరి 9లోగా ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేపట్టాలని జేఏసీ నిర్ణయించింది.

ఆసిఫాబాద్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. ఫిబ్రవరి 9లోగా ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మికుల జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు యాజమాన్యానికి 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటిసులను అందజేసింది. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉద్యోగులు, కార్మికులు నిరసన బాట పట్టనున్నారు. సమ్మె తో ఆర్టీసీపై భారం పడడంతో పాటు మహిళల ఉచిత ప్రయాణంపై ప్రభావం చూపనుంది.

ప్రధాన డిమాండ్లు ఇవే..

- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
- ఆర్థిక పరమైన అంశాలను అమలు చేయాలి. ప్రభుత్వ సౌకర్యాలు కొనసాగిస్తూ ప్రభుత్వంలో విలీనం చేయాలి.
- 2021 వేతన సవరణ అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలి.
- 2017 వేతన సవరణ బకాయిలను చెల్లించి రిటైర్డ్ ఉద్యోగు లకు వేతన సవరణ అమలు చేయాలి.
- కొత్త బస్సుల కొనుగోలు ద్వారా ఆర్టీసీని అభివృద్ధి పరిచి ఆధునికీకరించాలి.
- సంస్థ అప్పులను ప్రభుత్వమే టేకోవర్ చేసి, రాయితీలకు, సంస్థ అభివృద్ధికి ఏటా బడ్జెట్‌లో 3 శాతం కేటాయించాలి.
- విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి.
- మహాలక్ష్మి పథకంలో భాగంగా జీరో టికెట్ బదులు మహిళలకు స్మార్ట్ కార్డులు ఇవ్వాలి.
- అన్ని కేటగిరీల్లో ఖాళీలను భర్తీ చేసి అర్హులకు ప్రమోషన్ల కల్పించాలి.

● డీజిల్ భారం తగ్గించుకునేందుకు..

ఆర్టీసీ సంస్థపై పడుతున్న డీజిల్ భారం తగ్గించుకునేందుకు ఇటీవల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువచ్చింది. ప్రైవేట్ సంస్థతో ఒప్పందం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన డిపోల్లో వీటి సర్వీసులు ప్రారంభించింది. వీటి నిర్వహణ బాధ్యతలను సదరు సంస్థకు అప్పగించడం, పలు డిపోలను సైతం ప్రైవేటు కంపెనీకే అప్పగించడంతో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల్లో ఆందోళన మొద లైంది. పరోక్షంగా తమ అవసరం తగ్గిపోతుండటం, నూతన నియామకాలలో స్పష్టత లేకపోవడంతో ఆందోళన రెట్టిపైంది. యాజమాన్యం ప్రైవేటికరణ దిశగా అడుగులు వేస్తోందని తమ ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంతో సమ్మెకు దిగుతామని సంస్థకు నోటీసులు అందించారు. కార్మికుల సమ్మెకు ఎలక్ట్రిక్ బస్సుల వ్యవహారమే ప్రధాన కారణమని తెలుస్తోంది.

● సమ్మెకు దిగితే నష్టం..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే డిపో ఉంది. ఆసిఫాబాద్ డిపో నుంచి ఆర్టీసీ యాజమాన్యం ప్రతి రోజు అన్ని రూట్ల లో 81 షెడ్యూళ్ల 89 బస్సులను ఆయా పట్టణాలు,గ్రామాలు, శివారు గ్రామాలకు బస్సు సర్వీసులు నడుపుతోంది. సగటున ప్రతి రోజు 33,700 కిలో మీటర్లు ఆర్టీసీ బస్సులు సేవలు అంది స్తున్నాయి. ఇందులో 30 వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ప్రతి రోజు డిపోకు రూ 18.8 లక్షల ఆదాయం సమకూరుతోంది. డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లతో పాటు ఇతర సిబ్బంది మొత్తం 325 మంది పనిచే స్తున్నారు. ఉద్యోగులు సమ్మెకు దిగితే సంస్థకు నష్టంతో పాటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవు.

హామీలు అమలు చేయాలి..

- భోగే ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఆర్టీసీ కార్మికుల, ఉద్యోగులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. దీన్ని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికుల జేఏసీ యాజమాన్యానికి 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులను అందజేస్తాం. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. పట్టించుకోకుంటే ఫిబ్రవరి 9 నుంచి సమ్మె చేపట్టాలని జేఏసీ నిర్ణయించింది.

సమన్వయంతో పని చేయాలి

- యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్య రంగాలో ఉపాధి కల్పన కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం డిజిటల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పరీక్షలు, వాణిజ్య రంగాలలో ఉపాధి కల్పించేందుకు అధికారులు చర్యల తీసుకోవాలన్నారు. ఔత్సాహిక నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. నిజిల్లాలోని యువతకు వివి ధ కంపెనీ యజమాన్యాలతో మాట్లాడి జాబ్ మేళాలను నిర్వహించి ఉపాధి కల్పించాలని చెప్పారు. అనంతరం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అందిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. జిల్లాలో సుమారు 2,654 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు శిక్షణ పూర్తి చేసిన వారిలో 452 మందికి బ్యాంకుల నుంచి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగితా దరఖాస్తులను త్వరగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలని, పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం అశోక్, డీటీవో రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, డీపీవో భిక్షపతి, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా, జిల్లా ఉపాధి కల్పన శాఖ, క్రీడల యువత శాఖల అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, సిర్పూర్ పేపర్ మిల్లు ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణపై దృష్టి సారించాలి..

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): బాలికల సంరక్షణ, సంక్షేమంపై అధికారులు దృష్టి సారించాలని కలక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ బాలికల దినోత్సవం, బేటీ బచావో- బేటీపడవో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బాలికల సంక్షేమం కోసం బేటీ బచావో- బేటీ పడావో పథకాన్ని ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిందని చె ప్పారు. ఈ మేరకు జిల్లాలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లాలో వివిధ పాఠశాలలో బేటీ బచావో- బేటీ పడావో ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్, జీసీడీవో శకుంతల, జిల్లా బాలల సంరక్షణాధికారి మహేశ్, సఖి సిబ్బంది శారద , మమత, రాణి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన ఆహారం అందించాలి

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లలో రుచికరమైన ఆహారం అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కొనసాగుతున్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి దత్తారాం, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

అధికారుల తనిఖీలు

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈస్‌గాంతో పాటు పలు దుకాణాలలో బుధవారం తూనికలు, కొలతల శాఖాధికా రులు తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల్లో తూనికలు, కొలతలపై ఆరా తీశారు. ఈస్‌గాంలోని కిరాణ షాపులో 26 కిలోల బియ్యం బస్తాలో 25 కిలోలు మాత్రమే ఉండడంతో కిరాణా షాపుపై కేసు నమోదు చేసి రూ. 15వేలు జరిమానా విధించినట్లు జిల్లా తూని కలు, కొలతల శాఖాధికారి జలీల్ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాగజ్‌నగర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) క్యాలెండర్లను బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖమర్ పెండింగ్ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకవచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీటీయూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

సిర్పూర్(టి), జనవరి 29(ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలంలోని చింతకుంట ప్రాథమిక పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రమేశ్, లక్ష్మి, కృష్ణ అనుమ తి లేకుండా గైర్హాజరయ్యారు. దీంతో వారి ఒక్క రోజు వేతనంను నిలిపి వేస్తున్నామని చెప్పారు. ఇదే పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాయులు వందన పాఠశాలకు సక్రమంగా హాజరు కాక పోవడం విషయాన్ని గుర్తించి నోటీసు జారీ చేశారు. ఉపాధ్యాయుల్లో మార్పు రాకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పరిశీలించారు. ఆయన వెంట ప్రత్యేకాదికారి నాగసుధ తదితరులు ఉన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి

సిర్పూర్(టి), జనవరి 29(ఆంధ్రజ్యోతి): లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో డీపీవో కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో నాణ్యమైన విత్తనాలు నాటి వంద శాతం మొక్కలు పెరిగేలా చూడాలన్నారు. అలాగే సెగ్రిగేషన్ షెడ్‌లలో ట్రాక్టర్ ద్వారా ఇంటింటా సేకరించిన చెత్తను ఎరువుగా మార్చాలన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కౌటాల, జనవరి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌటాల, తలోడి, తాటిపల్లి గ్రామాల్లో ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తలోడిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, కౌటాలలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, తాటిపల్లిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌గౌడ్, మల్లయ్య, విజయ్, మోతీరాం, యశ్వంత్, తుకారాం, వసంత్, తిరుపతిగౌడ్, శ్రీనివాస్, శ్రీను, అశోక్, బండు, తిరుపతి, నర్సింగరావు, రావూజీ, దత్తు, తిరుపతి, దేవాజీ, భరత్ శంకర్, రామయ్య, శంకర్, శ్రీకాంత్, జనార్దన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎం యూనిట్ హెడ్ మిశ్రాకు పితృ వియోగం


మిశ్రాను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎస్పీఎం మిల్లు యూనిట్ హెడ్ ఏకేమిశ్రా తండ్రి శశాంక్ శేఖర్ మిశ్రా బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు శశాంక్ నివాళులర్పించారు. ఏకేమిశ్రాను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శశాంక్ శేఖర్ మిశ్రా అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. కార్యక్రమంలో ఎస్పీఎం ఉద్యోగులు, సిబ్బంది, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

● లింగాపూర్, మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం తహసీల్దార్ పెద్దరాయుడు తనిఖీ చేశారు.

● ఆసిఫాబాద్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ దవాఖానాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు.

- వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా నోడల్ అధికారి వాసుదేవ్ అన్నారు.

- కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఎస్ఐగా పనిచేస్తున్న చుక్క రాజేష్ కరీంనగర్‌లో నిర్వహిస్తున్న జరుగుతున్న మూడో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ చాటారు.

● జైనూర్: మండలంలోని మానిగూడ గ్రామ పంచాయతీ పారిశుధ్యకార్మికుడు సిడాం బారిక్‌రావ్(46) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.

● సిర్పూర్(యు) మండలంలోని రాఘపూర్, పాములవాడ, భూర్నూర్ తదితర గిరిజన గ్రామలల్లో కళాజాతా బృందం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది.

- మండల కేంద్రంలో ఎస్సై రామకృష్ణారావు వాహనాల తనిఖీ చేశారు.

● వాంకిడి: గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, విలాస్, మారుతి, శివాజీ, గణేశ్, ప్రకాష్, పండు, యుగంత్ డిమాండ్ చేశారు.

- మండలంలోని బంబార, సోనాపూర్, గోయేగాం గ్రామ పంచాయతీల్లో నర్సరీ పనులను ఏపీఎం శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు.

● కెరమెరి: ఉపాధిహామీ పథకం ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.

● దహెగాం: అంగన్‌వాడీ కేంద్రాలను ఎస్ఎస్ఎఫ్‌పీ టెక్నికల్ అసోసియేట్ ప్రవీణ్‌నాయక్ బుధవారం పరిశీలించారు

గుప్త నిధుల కోసం క్షుద్రపూజ

బెజ్జూరు, జనవరి 29(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలో గుప్త నిధుల కోసం క్షుద్రపూజలు చేయడం కలకలం రేపింది. బెజ్జూరు మండలం హేటిగూడ గ్రామ సమీపంలోని పంట చేలలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఐదుగురు వ్యక్తులు గుప్త నిధుల కోసం క్షుద్రపూజలు నిర్వహించినట్లు తెలిసింది. హేటిగూడ గ్రామానికి చెందిన ఎర్నాగి చిన్నన్న అనే వ్యక్తి గత నెల 16న అనారోగ్యంతో మృతి చెందాడు. మౌని అమావాస్య సందర్భంగా అర్ధరాత్రి బెజ్జూరు, హేటిగూడ, గబ్బాయి గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు, కరీంనగర్ జిల్లాకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు కలిసి మృతి చెందిన ఎర్నాగి చిన్నన్న శవాన్ని బయటకు తీసి అక్కడే గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. విషయం పోలీసులకు తెలియడంతో బుధవారం సంఘటన స్థలానికి చేరుకొని అనుమానితులుగా ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

రేపు పాఠశాలలకు సెలవు

ఆసిఫాబాద్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): నాగోబా జాతర సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు బదులుగా మార్చి 8వ తేదీన రెండో శనివారం పాఠశాలలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా జూనియర్ కళాశాలలకు సెలవు వర్తించదని తెలిపారు.

ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి వెంకటలక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ ట్రస్టు కన్వీనర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు కిమ్స్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆపరేషన్లు అవసరమైన వారికి బెల్లంపల్లి ఆసుపత్రికి తమ సొంత ఖర్చులతో పంపిస్తున్నట్టు తెలిపారు.

మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే


మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలంలోని నక్కలగూడలో ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి బుధవారం సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి ముడుపులను సమర్పించారు. త్వరలో నిర్వహించే జాతరకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గురుకుల పాఠశాల వసతిగృహంలో సబ్ కలెక్టర్ బస


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

సిర్పూర్(టి), జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వసతి గృహంలో బుధవారం రాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా బస చేశారు. పాఠశాలకు వచ్చి విద్యా బోధన, తరగతి గదులు, పారిశుధ్యం, స్టాక్ నిల్వలు పరిశీలించారు. అనంతరం వివిధ సమస్యలపై విద్యార్థినులతో చర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సబ్ కలెక్టర్ భోజనం చేశారు. రాత్రి సిబ్బందిచే రానున్న పదోతరగతి పరీక్షల సన్నద్ధమవుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు. విద్యార్థులతో కలిసి లైన్‌లో వెళ్లి భోజనం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో వేణుబాబు, సిర్పూరు(టి) ఈవో తిరుపతి, ఎంఆర్ఐ కమలాకర్, రెవెన్యూ సిబ్బంది, గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ శారద తదితరులు ఉన్నారు.